



# తోలుబొమ్మ సూచనలు


ఫార్మ్ సెలవుల బైబిల్ పాఠశాలలో ప్రతి రోజు ఒక గుఱ్ఱము మరియు కోడిపుంజుతో తోలుబొమ్మల ఆట ఉంటుంది. ఈ రెండు తోలుబొమ్మలు మీ కార్యక్రమం లో పాల్గొంటాయి. తోలుబొమ్మలాట కార్యక్రమం చివరిలో ఉంటుంది, మరియు విద్యార్థులు అప్పుడే నేర్చుకున్న పాఠాన్ని సమీక్షించడానికి ఉపయోగిస్తారు. ఈ రెండు తోలుబొమ్మలను: గుఱ్ఱము మరియు కోడిపుంజు, తయారు చేయటానికి కావలసిన సూచనలు ఇవ్వటానికి మేము ఉత్సాహంగా ఉన్నాము. ఇది మరింత సరదాగా ఉంటుంది మరియు పాఠము సమీక్షించటానికి విద్యార్థులకు సహాయం చేస్తుంది అంతేకాక వారు ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు వారు నేర్చుకున్న విషయాలు చెప్పటానికి సిద్ధపరుస్తుంది.











1. అవసరమైన సామానులు సేకరించండి.
   - కత్తెరలు
   - పెన్సిల్ (వస్త్రము నమూనాను ట్రేస్ చేయటానికి)
   - జిగురు (వస్త్రం పై ఉపయోగించగలిగే, త్వరగా పని చేసేది: సిలికాన్ లేదా వేడి గ్లూ)
   - స్టఫింగ్ లేదా ఫిల్లింగ్
   - కార్డు బోర్డు (అవసరమైతే)
   - దారము మరియు సూది
   - వైరు: 1 ½ మీటర్లు

2. 5 PDF నమూనా షీట్లను డౌన్లోడ్ చేసుకొని, పెద్దవాటి కోసం 11x17 పేపర్ లేదా A5 , మరియు చిన్నవాటి కోసం 8.5 x 11 పేపరు లేదా A4 ఉపయోగించి ప్రింట్ చేయండి.
   - గుఱ్ఱపు తల నమూనా
   - గుఱ్ఱం అదనముల నమూనా
   - కోడిపుంజు తల నమూనా
   - కోడిపుంజు అదనముల నమూనా


- కోడిపుంజు రెక్కల నమూనా

3. గుఱ్ఱము మరియు కోడిపుంజులకు కావలసిన వస్త్రాన్ని కొనండి. మేము ఫెల్ట్ ను సిఫార్సు చేస్తున్నాము, ఎందుకంటే ఇది బలమైనది మరియు వీడిపోని వస్త్రం. అయితే, మీరు మీ ప్రాంతంలో దొరికే ఏదైనా చవక వస్త్రాన్ని ఉపయోగించవచ్చు. మేము గట్టి మరియు బలమైన వస్త్రాన్ని సిఫార్సు చేస్తాము.

క్రింద ఇవ్వబడిన వస్త్రం కొలతలు అంచనా మాత్రమే, మీతో నమూనాలను దుకాణానికి తీసుకువెళ్లి తగినంత వస్త్రం కొంటున్నట్లు నిర్ధారించుకోండి.

- గోధుమ రంగు: 1/2 మీటరు
- ఎరుపు : 1/8 మీటరు
- నారింజ : 1/2 మీటరు
- తెలుపు: 1 మీటరు

## గుఱ్ఱము తోలుబొమ్మ సూచనలు:



1. గుఱ్ఱము శరీరము మరియు నోటి కోసం వస్త్రాన్ని కత్తిరించండి.
2. గుఱ్ఱం శరీరం కోసం గోధమ రంగు వస్త్రం నుంచి రెండు ముక్కలు కత్తిరించండి.

*నమూనా క్రింద 3 సెంటీమీటర్ల కలపటం గుర్తుంచుకోండి.

- ఎర్ర వస్త్రం నుండి 1 మూతిని కత్తిరించండి.






3. ప్రధాన ముక్కలను కలిసి కుట్టండి.

- గోధుమ రంగు దారాన్ని ఉపయోగించి రెండు గుఱ్ఱాల శరీరాలను కలిగి కుట్టండి (మూతిని లేదా మీ చేయి పెట్టే మీద భాగాన్ని కలిపి కుట్టవద్దు).
- ఎర్రటి మూతిని ముదురు గోధుమ రంగు గుఱ్ఱం మూతిలో పెట్టి కుట్టండి. (దృశ్య సహాయం కోసం వీడియో చూడండి.) మూలలను సరిగ్గా కలపటానికి త్రికోణాల కొనలను ఉపయోగించండి.

4. కుట్టిన గుఱ్ఱాన్ని కుట్లు అన్నీ లోపలి వైపుకి వెళ్ళేలా, సరైన వైపుకి తిప్పండి.






5. చెవులు, జుట్టు మరియు ముక్కు తీరును ఎంచుకోండి. నమూనాను ఉపయోగించి లేదా మీ సొంతంగా గీసి ముక్కలను కత్తిరించండి.

6. చెవులు, జుట్టు మరియు ముక్కులు గ్లూ తో అంటించండి. మేము వేడి గ్లూ (సిలికాన్) ఉపయోగించాము , ఎందులకంటే ముక్కలను కుట్టటంకంటే అంటించటము తేలిక.

7. నారింజ రంగుని గ్లూతో అంటించి, జుట్టుని ముక్కలుగా కత్తిరించండి. కదిలే కళ్ళను అంటించండి లేదా బొమ్మలో చూపిన విధంగా ప్లాస్టిక్ స్పూన్లను అంటించండి. మేము కన్ను కోసం తెల్ల డిస్పోసబుల్ స్పూన్లు ఉపయోగించాము (హ్యాండిల్ కత్తిరించి) మరియు కనుగుడ్లు కోసం చిన్న గుండ్రటి నలుపు ఫెల్ట్ ఉపయోగించాము.

8. గోధుమ రంగు వస్త్రం నుండి చెవిని కత్తిరించండి, చిన్న చెవి ముక్క కోసం, కావాలంటే నారింజ వస్త్రాన్ని కత్తిరించండి. చెవి క్రింది భాగాన్ని నొక్కిపెట్టి తలకి అంటించండి.

9. ముక్కు ముక్కలను కత్తిరించి తోలుబొమ్మ ముందు భాగంలో అతికించండి

10. తలలో స్టఫింగ్ కోసం, దిండు స్టఫింగ్ ఉపయోగించండి. మీ చేయి పెట్టే చోట లోపల వైపు ముక్కు ముందు దానిని పెట్టండి. అవసరమైతే నోటిని గట్టిగా ఉంచటానికి కార్డు బోర్డును కూడా లోపల అంటించవచ్చు.

గుఱ్ఱం తోలుబొమ్మ తయారయింది!

## కోడిపుంజు తోలుబొమ్మ సూచనలు:

1. కోడిపుంజు శరీరం మరియు నోటిని వస్త్రం నుండి కత్తిరించండి.





- కోడిపుంజు శరీరం రెండు ముక్కలను తెల్ల వస్త్రం నుండి కత్తిరించండి.

*నమూనా అడుగుభాగంలో 10 సెంటీ మీటర్లు కలపటం మరచిపోకండి. *



- గోధుమ రంగు వస్త్రం నుండి 1 నోటిని కత్తిరించండి.




2. తెల్లని దారం ఉపయోగించి శరీరాలను కలిపి కుట్టండి.
3. తెల్లని శరీరానికి నోటి భాగంలో రెండు నారింజ రంగు మూతి భాగాలను కుట్టండి.
4. నారింజ రంగు ముక్కు లోపల గోధుమ రంగు నోటిని కుట్టండి. కుట్టటం ఐన తరువాత, మంచి వైపును బయటికి తిప్పండి.











5. తురాయి, మెడ కింద కుచ్చు మరియు కళ్ళను ఎంచుకోండి. నమూనాను ఉపయోగించి ముక్కలను కత్తిరించండి లేదా మీ సొంతవి సృష్టించండి.
6. తురాయి, మీద క్రింది కుచ్చు మరియు కళ్ళను అతికించండి. మేము వేడి గ్లూ ఉపయోగించాము, ముక్కలను జోడించటానికి కుట్టటం కంటే అది తేలిక.
7. అవసరం ఐతే తలలో కొద్దిగా స్టఫింగ్ నింపండి.
8. మీ తోలుబొమ్మ రెండు పక్కల రెక్కలను అతికించండి లేదా కుట్టండి.



9. వైరు పైన ఒక చిన్న చతురస్రాకార తెల్లని వస్త్రాన్ని అతికించండి. వస్త్రం మధ్య

పైరుని బంధించటానికి సిలికాన్ గ్లూ లేదా వేడి గ్లూ ఉపయోగించండి, అది చక్కగా నిలబడుతుంది.

కోడిపుంజు తోలుబొమ్మ తయారయింది!